

పంటలపై ఏనుగుల దాడి

అటవీ సమీప గ్రామాల్లో పంటలపై ఏనుగులు దాడి చేసి, ధ్వంసం చేస్తున్నాయి. శుక్రవారం రాత్రి పులిచెర్ల, పెద్దపంజాణి మండలాల్లో దాడులు చేశాయి. - 8లో



జగనన్నకే మా ఓట్లు

టీడీపీ నేతలు మా ఊళ్లో ఎన్ని పర్యటనలు చేసినా మా ఓట్లు మాత్రం జగనన్నకే వేస్తామని నల్లసానిపల్లి గ్రామస్తులు వెల్లడించారు. - 8లో



ఉగ్గుగిన్నెడైన చాలు ఖరము పాలు

గంగిగోవుపాలు గరిటెడైనను చాలు మాట పోయి నేడు ఉగ్గుగిన్నెడైన చాలు ఖరము పాలు అన్న చందం వచ్చింది. - 8లో

న్యూస్‌రీల్

5,6 తేదీల్లో కాన్ఫరెన్స్‌కు హాజరుకండి

చిత్తూరు కలెక్టరేట్ : డీఈఓ, సమగ్రశిక్ష శాఖ ఏపీసీలతో ఈ నెల 5,6 తేదీల్లో విజయవాడలో నిర్వహించే కాన్ఫరెన్స్‌కు హాజరుకావాలని రాష్ట్ర విద్యాశాఖాధికారులు ఉత్తర్వులు జారీ చేశారు. ఆ ఉత్తర్వుల మేరకు రెండు రోజులపాటు రాష్ట్రస్థాయిలో ప్రభుత్వం అమలు చేస్తున్న వివిధ అంశాలపై కాన్ఫరెన్స్ నిర్వహించనున్నారు. ఈ కాన్ఫరెన్స్‌కు నిర్దేశించిన అజెండా అంశాలను సిద్ధం చేసుకుని రావాలని పేర్కొన్నారు. జిల్లా నుంచి డీఈఓ విజయేంద్రరావు, సమగ్రశిక్ష ఏపీసీ పెద్దిరెడ్డి వెంకటరమణారెడ్డి కాన్ఫరెన్స్‌కు హాజరుకానున్నారు.

ఎన్‌ఎంఎంఎస్ పరీక్షకు అన్ని ఏర్పాట్లు పూర్తి



మాట్లాడుతున్న డీఈఓ విజయేంద్రరావు

చిత్తూరు కలెక్టరేట్ : జిల్లా వ్యాప్తంగా ఈ నెల 3వ తేదీన నిర్వహించనున్న నేషనల్ మీన్స్ మెరిట్ స్కాలర్‌షిప్ (ఎన్‌ఎంఎంఎస్) పరీక్షకు పకడ్బందీగా ఏర్పాట్లు చేసినట్లు డీఈఓ విజయేంద్రరావు తెలిపారు. శనివారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ జిల్లాలోని నాలుగు రెవెన్యూ డివిజన్ల పరిధిలో పరీక్షల నిర్వహించడం జరుగుతుందన్నారు. అన్ని పరీక్ష కేంద్రాలకు సమీపంలో ఉన్న పోలీస్‌స్టేషన్లకు సీఎస్, డీఓ ద్వారా ప్రశ్నపత్రాలను తరలించినట్లు తెలిపారు. పరీక్ష రోజు ఆయా పోలీస్‌స్టేషన్ల నుంచి ప్రశ్నపత్రాలను పకడ్బందీగా తీసుకెళ్లాలని ఆదేశించారు. పరీక్ష కేంద్రాల్లో ఎలాంటి లోటుపాట్లు ఉండకూడదని ఆదేశించినట్లు చెప్పారు. జిల్లా వ్యాప్తంగా 12 పరీక్ష కేంద్రాల్లో పరీక్ష జరుగుతుందని తెలిపారు. ఉదయం 10 గంటల నుంచి మధ్యాహ్నం ఒంటిగంట వరకు నిర్వహించే ఈ పరీక్షకు మొత్తం 3,107 మంది ప్రస్తుతం ఎనిమిదో తరగతి చదువుతున్న విద్యార్థులు పరీక్షలకు హాజరుకానున్నట్లు చెప్పారు. విద్యార్థులు గంట ముందే పరీక్ష కేంద్రానికి చేరుకోవాలన్నారు. ఈ పరీక్షలో ప్రతిభ కనబరిస్తే నాలుగేళ్లపాటు ఉపకార వేతనం రూ.48 వేలు మంజూరవుతుందని చెప్పారు. హాల్ టికెట్లను ఆయా పాఠశాలల ప్రధానోపాధ్యాయులు డౌన్‌లోడ్ చేసి, విద్యార్థులకు అందించాలని డీఈఓ తెలిపారు.

నేడు అంతర్జాతీయ విభిన్నప్రతిభావంతుల దినం

చిత్తూరు కలెక్టరేట్ : జిల్లా కేంద్రంలోని అంబేడ్కర్ భవనంలో ఈ నెల 3వ తేదీ అంతర్జాతీయ విభిన్నప్రతిభావంతుల దినోత్సవం నిర్వహించనున్నట్లు జిల్లా విభిన్నప్రతిభావంతుల శాఖ ఏడీ శ్రీనివాస్ అన్నారు. శనివారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ ఆదివారం ఉదయం 10 గంటలకు కార్యక్రమం ప్రారంభమవుతుందన్నారు. ఈ కార్యక్రమానికి విభిన్నప్రతిభావంతులు, వివిధ శాఖల ఉద్యోగులు, స్వచ్ఛంద సంస్థల నిర్వాహకులు, ప్రజాప్రతినిధులు హాజరుకావాలని ఆయన కోరారు.

గో సంరక్షణ ట్రస్ట్‌కు రూ.లక్ష విరాళం



ఆలయాధికారులకు విరాళం అందజేస్తున్న దాత కుటుంబ సభ్యులు

కాణిపాకం(యాదమరి): విజయవాడకు చెందిన దుర్గారామకృష్ణ కాణిపాకం వరసిద్ధి వినాయక స్వామివారి గో సంరక్షణ ట్రస్ట్‌కు రూ.లక్ష విరాళం ఇచ్చారు. ఈ మొత్తాన్ని మొత్తం ఆలయాధికారులకు అందజేశారు. ఉదయం దాత కుటుంబ సభ్యులు సమేతంగా స్వామివారి దర్శనార్థం విచ్చేసి, ఆలయ గో సంరక్షణ ట్రస్ట్‌కు విరాళాన్ని ఆలయ సూపరింటెండెంట్ కోదండపాణికి అందజేశారు. దాతతోపాటు ఆయన కుటుంబ సభ్యులకు ఆలయాధికారులు స్వామివారి ప్రత్యేక దర్శనం కల్పించి, తీర్థ ప్రసాదాలు అందజేశారు.

సర్కారుబడి.. సీబీఎస్‌ఈ దారి

సీబీఎస్‌ఈ విద్యావిధానానికి దేశంలో ప్రత్యేక గుర్తింపు.. ఇది విద్యార్థుల ఉన్నతికి అత్యుత్తమం అన్నది విద్యావేత్తల అభిప్రాయం. ఈ విధానం ఇప్పటివరకు ధనికులకే పరిమితం. అయితే సీఎం జగన్‌మోహన్‌రెడ్డి చొరవతో ప్రస్తుతం పేద పిల్లలకు చేరువైంది. ఫలితంగా వేలాది మంది విద్యార్థుల్లో విద్యాసామర్థ్యాల పెంపుతో వారికి ఉజ్వల భవిత చేకూరనుంది. ప్రభుత్వ పాఠశాలల్లో సీబీఎస్‌ఈ విధానంపై ప్రత్యేక కథనం.

- పేదవిద్యార్థులకు సీబీఎస్‌ఈ సిలబస్
- ప్రభుత్వ పాఠశాలల్లో సీబీఎస్‌ఈని పరిచయం చేసిన వైఎస్సార్‌సీపీ సర్కారు
- జిల్లాలోని 23 పాఠశాలల్లో సీబీఎస్‌ఈ అమలు





పూతలపట్టు మండలంలోని ఏపీఎస్‌డబ్ల్యూఆర్ సీబీఎస్‌ఈ పాఠశాల

జిల్లా సమాచారం	
జిల్లాలోని సీబీఎస్‌ఈ పాఠశాలలు	23
ఎనిమిదో తరగతి చదువుతున్న విద్యార్థులు	1,458
తొమ్మిదో తరగతి చదువుతున్న విద్యార్థులు	1,635
బోధిస్తున్న టీచర్లు	159

చిత్తూరు కలెక్టరేట్ : పేద విద్యార్థులకు ఇచ్చే ఆస్తి ఏదైనా ఉందంటే అది విద్య ఒక్కటే అని సీఎం జగన్‌మోహన్‌రెడ్డి నమ్మారు. ప్రభుత్వ పాఠశాలల్లో చదివే విద్యార్థులు జాతీయ స్థాయి పోటీ పరీక్షల్లో రాణించాలన్నదే ప్రభుత్వ లక్ష్యం. ఈ నేపథ్యంలో ప్రభుత్వం విద్యారంగంలో సంస్కరణలకు శ్రీకారం చుట్టింది. నాడు–నేడు పనులతో ఇప్పటికే ప్రతి గ్రామంలోని పాఠశాలలను ఆధునిక హంగులతో తీర్చిదిద్దింది. వీటిలో చదివే విద్యార్థులు విద్యలో మరింత రాణించేందుకు సీబీఎస్‌ఈ (సెంట్రల్ బోర్డు ఆఫ్ సెకండరీ ఎడ్యుకేషన్)కు వైఎస్సార్ సీపీ సర్కారు శ్రీకారం చుట్టింది.

ప్రభుత్వ పాఠశాలల్లో సీబీఎస్‌ఈ

2022–23 విద్యాసంవత్సరం నుంచి జిల్లాలోని ప్రభుత్వ పాఠశాలల్లో సీబీఎస్‌ఈ విధానం అమలు చేస్తున్నారు. పేద విద్యార్థులకు సీబీఎస్‌ఈ చదువులు అందుతాయని ఎవరూ ఊహించని పరిస్థితి. ధనికుల పిల్లలు మాత్రమే సీబీఎస్‌ఈ పాఠశాలల్లో చదివేవారు. వారికి రూ.లక్షల ఫీజులను చెల్లించేవారు. ఫీజు చెల్లించినప్పటికీ కొన్ని సీబీఎస్‌ఈ పాఠశాలల్లో అడ్మిషన్లు దొరకని పరిస్థితి ఉంటుంది. అలాంటి సీబీఎస్‌ఈ విద్యను సీఎం జగన్‌మోహన్‌రెడ్డి సర్కారు స్కూళ్లలో విద్యార్థులకు పరిచయం చేశారు. రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తున్న ఈ విధానం మంచి సత్ఫలితాలను ఇస్తోంది. ఫలితంగా పేద విద్యార్థులకు ఖరీదైన విద్య అందుతోంది.

జాతీయ స్థాయిలో ప్రతిభ కనబరిచేలా..

జిల్లా వ్యాప్తంగా 23 పాఠశాలల్లో సీబీఎస్‌ఈ విధానం అమలవుతోంది. ఈ పాఠశాలల్లో 8,9 తరగతులు చదువుతున్న విద్యార్థులకు సీబీఎస్‌ఈ విద్యను బోధిస్తున్నారు. జిల్లాలోని పుంగనూరు, బైరెడ్డిపల్లె, శాంతిపురం, కుప్పం, గుడుపల్లి, రామకుప్పం మండలాల్లోని ఏపీ మోడల్ స్కూళ్లలో, పలమనేరు, చిత్తూరులోని ఏపీఎస్‌డబ్ల్యూఆర్, కుప్పంలోని ఏపీఎస్‌డబ్ల్యూఆర్‌ఎస్ బాలికలు, రామకుప్పంలోని ఏపీఎస్‌డబ్ల్యూఆర్‌ఎస్ బాలురు, పూతలపట్టులోని ఏపీఎస్‌డబ్ల్యూఆర్‌ఎస్ బాలురు, రొంపిచెర్ల, బైరెడ్డిపల్లె, పుంగనూరు, రామకుప్పం, శాంతిపురం గుడుపల్లి, గంగవరం, కుప్పం మండలాల్లోని కేజీబీవీ (కస్తూర్బాగాంధీ బాలికల విద్యాలయ పాఠశాలల్లో), సదుం మండలంలోని మహాత్మ జ్యోతిరావు పూలే ఏపీ బీసీ డబ్ల్యూఆర్‌ఎస్ బాలుర పాఠశాల, బైరెడ్డిపల్లెలోని ఏపీఆర్‌ఎస్ బాలికలు, నగరిలోని సత్రవాడ జెడ్పీ హెచ్‌ఎస్, పలమనేరు మండల కేంద్రంలోని బాలికల ప్రభుత్వ పాఠశాలలో సీబీఎస్‌ఈ విధానం అమలవుతోంది. సీబీఎస్‌ఈ సిలబస్‌తో పది, ఇంటర్మీడియట్ పూర్తి చేసిన విద్యార్థులు మెడిసిన్, ఇంజినీరింగ్, మేనేజ్‌మెంట్ తదితర కోర్సుల్లో మెరుగైన ర్యాంకులు సాధించేందుకు అవకాశాలు ఉంటాయి.

అత్యాధునిక పద్ధతుల్లో బోధన..



సీబీఎస్‌ఈ సిలబస్ అమలవుతున్న పాఠశాలల్లో విద్యార్థులకు అత్యాధునిక పద్ధతుల్లో బోధన చేస్తున్నారు. విద్యాలయాల పర్యవేక్షణ మొత్తం సీబీఎస్‌ఈ బోర్డు పరిధిలో ఉంటుంది. ఆధునిక ల్యాబ్‌లు, లైబ్రరీలను వినియోగించుకుని విద్యార్థులు విద్యలో రాణిస్తున్నారు. ఈ పాఠశాలల్లో మొత్తం డిజిటల్ బోధన జరుగుతోంది. విద్యార్థుల అభ్యసనా సామర్థ్యాలను పెంచేలా సిలబస్‌ను రూపొందించారు. అందుకు అనుగుణంగా బోధిస్తున్నారు. ప్రస్తుతం సీబీఎస్‌ఈ విధానంలో 8,9 తరగతులు చదువుతున్న విద్యార్థులకు ప్రత్యేకంగా టర్మ్–1 పరీక్షలను నిర్వహిస్తున్నారు. ఈ పరీక్షలను డిసెంబర్ 8వ తేదీ వరకు నిర్వహించనున్నట్లు విద్యాశాఖ అధికారులు వెల్లడించారు.

ఎంతో గర్వపడుతున్నా..



నేను బైరెడ్డిపల్లె మండలం కమ్మనపల్లె మోడల్ స్కూల్‌లో సీబీఎస్‌ఈ విధానంలో తొమ్మిదో తరగతి చదువుతున్నందుకు ఎంతో గర్వపడుతున్నాను. సీబీఎస్‌ఈ విద్య చదువుతానని అనుకోలేదు. ఈ విధానం ఎంతో ఉపయోగపడుతోంది. కొత్త కొత్త విషయాలను తెలుసుకుంటున్నాను. ట్యాబ్‌లు ఇచ్చారు. ఇంగ్లిష్‌తోపాటు అన్ని పాఠాలు అందులో వస్తాయి. సీబీఎస్‌ఈ పరీక్షతో నాకు నేను సొంతంగా రాయడం, చెప్పడం నేర్చుకున్నాను. నాకు దేశస్థాయిలో ఉన్నత చదువులు చదివే అవకాశం దక్కింది. – **సంజన, సీబీఎస్‌ఈ విద్యార్థిని, 9వ తరగతి**

తెలివితేటలు పెరిగాయి



నేను తొమ్మిదో తరగతి చదువుతున్నాను. గత ఏడాది సీబీఎస్‌ఈ విధానంలో ఎనిమిదో తరగతి పూర్తి అయ్యింది. ఈ విధానంతో తెలివి తేటలు పెరిగాయి. మొదట్లో అడ్మిషన్ కావాలంటే భయం వేసింది. టీచర్ల ప్రోత్సాహంతో సీబీఎస్‌ఈ విధానంలో చేరాను. ఈ బ్యాచ్‌లో నేను ఒక విద్యార్థినిగా ఉండడం సంతోషంగా ఉంది. ప్రభుత్వం అందజేసిన బైజూస్ ట్యాబ్‌ల సహాయంతో స్పోకెన్ ఇంగ్లిష్, ఇతర కంటెంట్‌లు సులువుగా నేర్చుకుంటున్నాను. సీబీఎస్‌ఈ విద్య నాలాంటి పేదలకు అందించిన సీఎం జగన్ మామయ్యకు రుణపడి ఉంటాను. – **భానుప్రియ, సీబీఎస్‌ఈ విద్యార్థిని, 9వ తరగతి**

పేద విద్యార్థులకు వరం



జిల్లాలోని 23 పాఠశాలల్లో సీబీఎస్‌ఈ విధానం అమలవుతోంది. సీబీఎస్‌ఈ సిలబస్ తో బోధన పేద విద్యార్థులకు వరం లాంటిది. 2021వ సంవత్సరానికి ముందు ప్రైవేట్ విద్యాసంస్థల్లో మాత్రమే సీబీఎస్‌ఈ విధానం అమలయ్యేది. 2021–22 వ విద్యాసంవత్సరం నుంచి రాష్ట్ర ప్రభుత్వం సర్కారు స్కూళ్లలో సీబీఎస్‌ఈ విధానం అమలు చేసింది. ఈ విధానం పేద విద్యార్థులకు ప్రయోజనకరం. – **విజయేంద్రరావు, డీఈఓ, చిత్తూరు**

పేదలకు ఉన్నత విద్య



సర్కారు బడుల్లో చదివే పేద విద్యార్థులకు ఉన్నత విద్యను అందించాలనే మంచి దృక్పథంతో రాష్ట్ర ప్రభుత్వం సీబీఎస్‌ఈ విధానం ప్రవేశపెట్టింది. ప్రభుత్వం తీసుకున్న నిర్ణయం చాలా మంచిది. ఈ విధానం సర్కారు స్కూళ్లలో చదువుతున్న పేద విద్యార్థులకు చాలా ఉపయోగపడుతుంది. ప్రస్తుత పోటీ ప్రపంచంలో రాణించాలంటే సీబీఎస్‌ఈ విధానం విద్యార్థులకు అవసరపడుతుంది. ప్రభుత్వపాఠశాలల్లో 8,9 తరగతులు చదువుతున్న విద్యార్థులకు సీబీఎస్‌ఈ విధానంతో ఉన్నతస్థాయి విద్య అందుతోంది. – **షణ్మోహన్, కలెక్టర్, చిత్తూరు**

నేడు తిరుమలలో కార్తీక వన భోజనం

తిరుమల : తిరుమల శ్రీవారి ఆలయ సమీపంలోని వైభవోత్సవ మండపంలో ఆదివారం కార్తీక వన భోజన మహోత్సవం నిర్వహించనున్నారు. ఏటా గోగర్భం సమీపంలోని పార్వేటిమండపంలో వన భోజన కార్యక్రమం చేపట్టడం ఆనవాయితీ. అయితే తుపాను హెచ్చరికల నేపథ్యంలో ఈ ఏడాది వైభవోత్సవ మండపంలో జరిపించాలని టీటీడీ నిర్ణయించింది. ఈ క్రమంలో ఉదయం శ్రీవారు ఉభయదేవేరి సమేతంగా వైభవోత్సవ మండపానికి వేంచేపు చేస్తారు. ఉదయం 11 నుంచి 12 గంటల వరకు శ్రీదేవి, భూదేవి సమేత శ్రీ మలయప్పస్వామివారికి స్నపన తిరుమంజనం నిర్వహించనున్నారు. అనంతరం శ్రీవారు ఆలయానికి వేంచేపు చేస్తారు. ఉత్సవం కారణంగా స్వామివారి కల్యాణోత్సవం, ఊంజల్‌సేవ, ఆర్జిత బ్రహ్మోత్సవం, సహస్రదీపాలంకారసేవలను టీటీడీ రద్దు చేసింది.

సాక్షి మీడియా గ్రూప్ ఆధ్వర్యంలో..

గ్రూప్–1, 2 ఉద్యోగ పరీక్షలపై

ఉచిత అవగాహన సదస్సు

- డిసెంబర్ 11వ తేదీన తిరుపతిలో సదస్సు
- గెస్ట్ స్పీకర్‌గా సివిల్స్ విజేత బాలలత
- లక్ష్యం: గ్రామీణ, పట్టణ విద్యార్థులకు గ్రూప్–1,2 పరీక్షలపై అవగాహన కల్పించడం

సాక్షిఎడ్యుకేషన్: ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో గ్రూప్–1,2 ఉద్యోగాల భర్తీకి త్వరలోనే ఏపీపీఎస్సీ నోటిఫికేషన్ విడుదల చేసే అవకాశం ఉంది. ఈ నేపథ్యంలో..గ్రామీణ, పట్టణ విద్యార్థులను గ్రూప్–1,2 స్థాయి ఉద్యోగులుగా తీర్చిదిద్దాలనే లక్ష్యంతో.. సాక్షిఎడ్యుకేషన్.కామ్ (www.sakshieducation.com) ఆధ్వర్యంలో ఆంధ్రప్రదేశ్ రాష్ట్రవ్యాప్తంగా ఉచిత అవగాహన సదస్సులను నిర్వహించనుంది. గత కొన్ని సంవత్సరాలుగా వివిధ పోటీ పరీక్షలకు ప్రిపేరయ్యే అభ్యర్థులకు సాక్షిఎడ్యుకేషన్.కామ్ తోడుగా ఉంటున్న విషయం మీ అందరికి తెల్సిందే.

గెస్ట్ స్పీకర్‌గా బాలలత

ఎంతో మందిని పోటీ పరీక్షల్లో విజేతలుగా తీర్చిదిద్దుతున్న సివిల్స్ టాపర్ బాలలత గ్రూప్1, గ్రూప్ 2 ఉద్యోగ పరీక్షలపై ఉచిత అవగాహన సదస్సుకు గెస్ట్ స్పీకర్‌గా హాజరుకానున్నారు. ఆమె గ్రూప్1, 2 పరీక్షలపై అవగాహన కల్పించడం తోపాటు విద్యార్థుల సందేహాలను నివృత్తి చేయనున్నారు. ఆసక్తి కలిగిన అభ్యర్థులు 8977625795 ఫోన్ నంబర్‌కు తమ పేరు, ఫోన్ నంబర్, జిల్లా వివరాలను వాట్సాప్‌లో పంపగలరు.

ముఖ్య సమాచారం

అవగాహన సదస్సు తేదీ
డిసెంబర్ 11, 2023 (సోమవారం)

వేదిక
మహతి ఆడిటోరియం, బాలాజీ కాలనీ, టౌన్ క్లబ్ సమీపం, తిరుపతి

సమయం
ఉదయం 09.30 నుంచి 12.30 వరకు.

వివరాలకు సంప్రదించాల్సిన ఫోన్ నంబర్ : 89776 25795

రాష్ట్రాభివృద్ధి జగనన్నతోనే సాధ్యం

- జోరువానలోనూ గడప గడపకు మంత్రి రోజా
- చౌటూరులో పల్లెనిద్ర



లబ్ధిదారుకు బుక్‌లెట్ అందజేస్తున్న మంత్రి రోజా

పుత్తూరు: అర్హులైన వారందరికీ విద్య, వైద్యం, సంక్షేమ పథకాలు అందించడంతోపాటు, రాష్ట్రాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధి చేసిన ఘనత సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డికే దక్కుతుందని రాష్ట్ర పర్యాటక, సాంస్కృతిక, యువజన, క్రీడాశాఖ మంత్రి ఆర్కే రోజా అన్నారు. జోరుగా వర్షం కురుస్తున్నప్పటికీ మంత్రి రోజా రేన్‌కోటు ధరించి, శనివారం సాయంత్రం పుత్తూరు మున్సిపాలిటీ 5వ వార్డు పిళ్లారిపట్టు సచివాలయ పరిధిలోని గంగమాంబాపురం, తాయిమాంబాపురం గ్రామాల్లో నిర్వహించిన గడప గడపకు మన ప్రభుత్వం కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా మంత్రికి మహిళలు పూలమాలలు వేసి, కర్పూర హారతులిచ్చి ఘన స్వాగతం పలికారు. మంత్రి గడప గడపకు వెళ్లి ప్రభుత్వం నాలుగున్నరేళ్లుగా అమలు చేస్తున్న సంక్షేమ పథకాలు, అభివృద్ధి కార్యక్రమాలను ప్రజలకు వివరించారు. అనంతరం మంత్రి రోజా మాట్లాడుతూ గతంలో ఎన్నడూ లేనివిధంగా ప్రస్తుత ప్రభుత్వం హయాంలో ప్రతి గడపకూ సంక్షేమ పథకాల ద్వారా రూ.లక్షల్లో లబ్ధి చేకూరుతోందన్నారు. ప్రజలకు వంద శాతం సంక్షేమం, అభివృద్ధి అందించాలన్న లక్ష్యంతో జగనన్న ప్రభుత్వం పని చేస్తోందని చెప్పారు. ఎన్నికల సమయంలో పలు హామీలు గుప్పించే చంద్రబాబు, అధికారంలోకి వచ్చిన తర్వాత ప్రజలను మోసం చేయడం ఆయన నైజమన్నారు. జగనన్న ఇచ్చిన హామీలనే కాకుండా, చెప్పని కార్యక్రమాలను సైతం చేశారని, ఇదీ వైఎస్సార్ కుటుంబ నైజమన్నారు. పలు విధాలుగా ప్రజలకు చేయూతనిస్తున్న వైఎస్సార్‌సీపీ ప్రభుత్వాన్ని ప్రజలు మరోసారి ఆదరించాలని కోరారు. ప్రతి కుటుంబం ఆర్థికాభివృద్ధి సాధించాలంటే రాష్ట్రానికి జగనన్నే మళ్లీ ముఖ్యమంత్రి కావాలన్నారు. అనంతరం చౌటూరులో పల్లె నిద్రకు ఉపక్రమించారు. కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ హరి, వైస్ చైర్మన్ శంకర్, ఎంఎల్‌ఓ దిలీప్, కౌన్సిలర్లు రాధ, ఏకాంబరం, పార్టీ నాయకులు జయరామిరెడ్డి, లారీ మోహన్, ఏకాంబరం, మనోహర్‌రెడ్డి, వెంకటేశన్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

అప్రమత్తంగా ఉండండి

- కలెక్టరేట్‌లో కంట్రోల్ రూమ్ ఏర్పాటు
- అత్యవసర పరిస్థితుల్లో 9491077356కు కాల్ చేయండి
- కలెక్టర్ షణ్మోహన్



మాట్లాడుతున్న కలెక్టర్ షణ్మోహన్

చిత్తూరు కలెక్టరేట్: బంగాళాఖాతంలో ఏర్పడిన వాయుగుండం తుపానుగా మారుతున్న నేపథ్యంలో అధికారులు అప్రమత్తంగా ఉండాలని కలెక్టర్ షణ్మోహన్ ఆదేశించారు. శనివారం టెలీకాన్ఫరెన్స్ ద్వారా జిల్లా, మండల స్థాయి అధికారులతో ఆయన మాట్లాడారు. తుపాను కారణంగా జిల్లాలో భారీ వర్షాలు కురిసే అవకాశాలు ఉన్నాయన్నారు. సెలవులో ఉన్న అధికారులు వెంటనే విధుల్లో చేరాలని ఆదేశించారు. అధికారులు విధులు నిర్వహించే ప్రాంతాల్లో ప్రజలకు అందుబాటులో ఉండాలని తెలిపారు. క్షేత్ర స్థాయిలో ఎలాంటి సమస్యలున్నా వెంటనే ఉన్నతాధికారుల దృష్టికి తీసుకురావాలని ఆదేశించారు. జిల్లాలో ఉన్న అన్ని జలాశయాల వద్ద చెరువుల వద్ద నీటి నిల్వ సామర్థ్యాన్ని ఎప్పటికప్పుడు పరిశీలించాలని తెలిపారు. ప్రజలు వాగులు, వంకలు దాటేటప్పుడు అప్రమత్తంగా ఉండాలన్నారు. రెవెన్యూ, ఇరిగేషన్ అధికారులు సమన్వయంతో పని చేయాలని తెలిపారు. సహాయక చర్యల నిమిత్తం కలెక్టరేట్‌లో కంట్రోల్ రూమ్ ఏర్పాటు చేశామని చెప్పారు. ప్రజలు ఎలాంటి సమస్యలు వచ్చినా కంట్రోల్ రూమ్‌లో ఏర్పాటు చేసిన 94910 77356 నంబర్‌కు కాల్ చేయాలని కలెక్టర్ తెలిపారు.

పంటలపై ఏనుగుల దాడి



పులిచెర్ల: ఏనుగుల దాడిలో ధ్వంసమైన కొబ్బరి చెట్లు, పెద్దపంజాణి: ధ్వంసం చేసిన వరి పంట

పులిచెర్ల(కల్లూరు): అటవీ సమీప గ్రామాల్లో పంటలపై ఏనుగులు దాడి చేసి, ధ్వంసం చేస్తున్నాయి. పులిచెర్ల మండలంలోని గంటావారిపల్లె పరిసరాల్లో శనివారం వేకువజామున పంటలపై ఏనుగులు దాడి చేశాయి. వరి, టమాట, కొబ్బరి పంటలను ధ్వంసం చేశాయి. చేతికొచ్చిన వరిపంటతోపాటు కొబ్బరి చెట్లకు ఎక్కువగా నష్టం వాటిల్లినట్లు రైతులు తెలిపారు. సంబంధిత అధికారులు తగు చర్యలు తీసుకుని ఏనుగుల బారి నుంచి పంటలను కాపాడాలని రైతులు కోరుతున్నారు.

పెద్దకాప్పల్లి పంచాయతీలో..

పెద్దపంజాణి: మండలంలోని తిప్పిరెడ్డిపల్లె గ్రామానికి చెందిన నరేంద్రరెడ్డి తదితరులు సాగు చేసిన వరి పంటను శుక్రవారం రాత్రి ఏనుగులు తొక్కి నాశనం చేశాయి. అదే గ్రామానికి చెందిన బయ్యారెడ్డి కొబ్బరి చెట్లను విరిచేశాయి. శనివారం ఉదయం పొలాల వద్దకు వెళ్లిన రైతులు పంటలు ధ్వంసమై ఉండడాన్ని గుర్తించారు. ఏనుగుల కారణంగా సుమారు రూ.50 వేలు నష్టం వాటిల్లినట్లు బాధిత రైతులు తెలిపారు. సమాచారం అందుకున్న రాయలపేట, చారాల ఫారెస్టు బీట్ ఆఫీసర్లు రవికుమార్, దొరస్వామి, రెవెన్యూ అధికారులు ఏనుగులు ధ్వంసం చేసిన పంట పొలాలను పరిశీలించారు. ట్రాకర్ల సహాయంతో ఏనుగులను అడవిలోకి మళ్లించేందుకు చర్యలు చేపడుతున్నట్లు అటవీశాఖ బీట్ ఆఫీసర్లు చెప్పారు.

పొలంలో కొండచిలువ

రామకుప్పం: మండలంలోని బిరుగుండ్లపల్లె గ్రామానికి చెందిన రైతు రంగారెడ్డి పొలంలో శనివారం పెద్ద కొండచిలువ కనిపించింది. గమనించిన రైతు చుట్టుపక్కల రైతులకు చెప్పాడు. కొండచిలువను చూడడానికి పెద్దసంఖ్యలో ప్రజలు ఆసక్తి కనబరిచారు. సుమారు 7 అడుగులు ఉన్న కొండ చిలువను రైతు కట్టి సాయంతో తీసుకెళ్లి సమీపంలోని అడవిలోకి వదిలేశాడు.


కొండచిలువను అడవిలోకి తీసుకెళుతున్న రైతు

జగనన్నకే మా ఓట్లు

- నల్లసానిపల్లెలో వైఎస్సార్‌సీపీ జెండా రెపరెపలు
- మాజీ మంత్రి అమర్‌నాథ్‌రెడ్డి పర్యటనను వ్యతిరేకించిన గ్రామస్తులు


పార్టీ తోరణాలతో కళకళలాడుతున్న నల్లసానిపల్లె వీధులు

గంగవరం: ప్రతిపక్ష పార్టీలు ముఖ్యంగా టీడీపీ నాయకులు మా గ్రామంలో ఎన్ని పర్యటనలు చేసినా మా ఓట్లు మాత్రం జగనన్నకే వేస్తామని నల్లసానిపల్లె గ్రామస్తులు వెల్లడించారు. గంగవరం మండలం కీలపట్ల పంచాయతీ నల్లసానిపల్లెలో శనివారం మాజీ మంత్రి అమర్‌నాథరెడ్డి పర్యటించారు. ఆయన పర్యటనను వ్యతిరేకిస్తూ ఊరి ప్రజలందరూ కలిసి తమ ఇళ్లపై వైఎస్సార్ సీపీ జెండాలు, వీధుల్లో పార్టీ తోరణాలను కట్టుకున్నారు. దీంతో గ్రామం పూర్తిగా వైఎస్సార్ సీపీ జెండా రంగులతో కళకళలాడింది. గ్రామస్తులు మాట్లాడుతూ గతంలో ఎన్ని ప్రభుత్వాలు మారినా తమ గ్రామానికి రోడ్డు మంజూరు చేయలేదని, ఈ ప్రభుత్వంలో దాదాపు రూ.73 లక్షల వ్యయంతో రోడ్డు మంజూరైందన్నారు. ప్రస్తుతం పనులు పూర్తి కావస్తున్నాయని, ఊరి ప్రజల 40 ఏళ్ల కల నెరవేర్చిన ముఖ్యమంత్రి జగనన్నకు, ఎమ్మెల్యే వెంకటేగౌడ ఎప్పటికీ రుణపడి ఉంటామన్నారు. ఎవరెన్ని హామీలిచ్చినా తామందరం జెతెకాబోయే సీఎం నిలబడి, జగనన్నకే మరోసారి ముఖ్యమంత్రి చేసుకోవడానికి కృషి చేస్తామన్నారు.

ఉగ్గుగిన్నెడైన చాలు ఖరము పాలు


గాడిద పాలు కొనుగోలు చేస్తున్న మహిళ

నగరి : గంగిగోవుపాలు గరిటెడైనను చాలు.. కడవడైననేమి ఖరము పాలు అన్న వేమన మాటలను కాలం తిరగరాసింది. నేడు ఉగ్గుడైన చాలు ఖరము పాలు అన్న చందం వచ్చింది. ఇంటి వద్ద ఇచ్చే గోవు పాలు లీటరు రూ.70 పలికితే ఉగ్గెడు ఖరము(గాడిద) పాలు రూ.100 ఇచ్చి జనం కొనుగోలు చేస్తున్నారు. ఈ లెక్కన లీటరు ఖరము పాలు రూ.2 వేలు అవుతుంది. దీంతో గరిటెడు కాదు ఉగ్గుగిన్నెడైన చాలు ఖర ము పాలు కడవడైననేమి గోవుపాలు అన్న చందాన నేటి పరిస్థితి మారింది. తెలంగాణ మంచిర్యాలకు చెందిన అశోక్ అనే యువకుడు పాలిచ్చే గాడిదతో గ్రామాల్లో సంచరిస్తూ ఉగ్గు గిన్నె ఖరము పాలు రూ.100 అంటూ విక్రయిస్తున్నాడు. తెలంగాణ దాటి ఆంధ్రప్రదేశ్ మొత్తం విక్రయిస్తూ తమిళనాడు సరిహద్దును ఆనుకుని ఉన్న నగరి పట్టణానికి చేరుకున్నాడు. గాడిద పాలు ఔషధంగా ఉపయోగపడుతున్నాయని, ఈ నోటా ఈ నోటా ప్రాముఖ్యం కావడంతో జనం రూ.100 చెల్లించి ఖరము ఉగ్గుగిన్నెడు పాలు కొనుగోలు చేయడం మొదలుపెట్టారు. రోజుకు 10 నుంచి 20 ఉగ్గుగిన్నెలకు తగ్గకుండా పాలు విక్రయిస్తున్నట్లు యువకుడు తెలిపాడు. అంటే రోజుకు రూ. వెయ్యి నుంచి రూ.2 వేల వరకు సంపాదించుకుంటున్నట్లు తెలియడంతో జనం ముక్కున వేలేసుకున్నారు. గతంలో చదువు రాకుంటే గాడిదలు మేపుకోవాల్సిందే అంటూ పెద్దలు చిన్నారులను హేళన చేసేవారు. ఇక అలా హేళన చేయడం కూడా పొరపాటే అంటూ వారు చమత్కరించుకున్నారు.

11,12 తేదీల్లో కళాఉత్సవ్ పోటీలు

కార్వేటినగరం: జిల్లా విద్యాశిక్షణా సంస్థ (డైట్)లో ఈ నెల 11, 12 తేదీల్లో జిల్లాస్థాయి కళాఉత్సవ్ పోటీలు నిర్వహించనున్నట్లు డైట్ ప్రిన్సిపల్ డాక్టర్ శేఖర్ అన్నారు. శనివారం కళాశాల కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ ప్రభుత్వ, ప్రైవేట్ పాఠశాలలు, అలాగే జూనియర్ కళాశాలలో 9, 10, 11, 12 తరగతులు చదువుతున్న విద్యార్థులు డైట్‌లో జిల్లాస్థాయిలో నిర్వహించే కళా ఉత్సవ్ పోటీల్లో పాల్గొనడానికి అర్హులన్నారు. మొత్తం 10 కళారూప పోటీలుంటాయని, అందులో గాత్ర సంగీతం, వాద్య సంగీతం, నాట్యం తదితర విభాగాలకు చెందిన పోటీలు 11వ తేదీన నిర్వహిస్తారన్నారు. సంప్రదాయ ఆటబొమ్మల ఆటలు, నాటకం(ఏకపాత్రాభినయం) తదితర పోటీలు 12వ తేదీన నిర్వహించనున్నట్లు చెప్పారు. ఒక విద్యా సంస్థ నుంచి ఒక్కొక్క కళారూపంలో ఒక బాలుడు, ఒక బాలిక మాత్రమే విడివిడిగా పాల్గొన్నాలని పేర్కొన్నారు. 2022 సంవత్సరం కళాఉత్సవ్ పోటీల్లో ప్రథమ, ద్వితీయ, తృతీయ బహుమతులు పొందిన విద్యార్థులు ఈ సంవత్సరం పాల్గొనేందుకు అనర్హులన్నారు. పోటీల్లో పాల్గొనే విద్యార్థులు తమకు కావాల్సిన సామగ్రిని వారే తీసుకురావాలని సూచించారు. ప్రతి కళాకారుని ప్రదర్శనకు 5 నిమిషాల సమయం మాత్రమే ఇస్తామన్నారు. కళాఉత్సవ్ పోటీల్లో పాల్గొనేందుకు ఆసక్తి కలిగిన విద్యార్థులు డైట్ కళాశాల బోధనా సిబ్బంది నిర్మల 99858 37519 నంబర్‌కు, లేదా 949263 3001, 77802 29110 నంబర్లలో సంప్రదించాలని కోరారు. పాఠశాల తరపున పోటీ కార్యక్రమాల్లో పాల్గొనే వారి వివరాలను పోటీ అంశాలను డైట్ ఈమెయిల్(డీఐఈటీ చిత్తూరు జీమెయిల్ డాట్ కామ్)కు పంపించాలని చెప్పారు.

వ్యక్తి అదృశ్యం

చిత్తూరు అర్బన్: నగరంలో శ్రీనివాసులు (59) అనే వ్యక్తి కనిపించదని అతని కుటుంబ సభ్యులు శనివారం పోలీసులకు ఫిర్యాదు చేశారు. ప్రశాంత్‌నగర్‌లోని ఇందిరమ్మ కాలనీకి చెందిన శ్రీనివాసులు నగరంలోని ఓ ప్రైవేటు కంపెనీలో సేల్స్ ఎగ్జిక్యూటివ్‌గా పనిచేస్తున్నాడు. గతనెల 27వ తేదీన ఆఫీస్ పనిపై బయట వెళుతున్నానని చెప్పి వెళ్లాడు. ఇప్పటి వరకు తిరిగి ఇంటికి రాలేదు. దీంతో బాధితుడి కుటుంబ సభ్యులు పోలీసులకు ఫిర్యాదు చేశారు. వన్‌టౌన్ ఎస్ఐ మల్లికార్జున కేసు నమోదుచేసి దర్యాప్తు చేస్తున్నారు.

అభ్యసన సామర్థ్యాల పెంపునకు చర్యలు

చిత్తూరు కలెక్టరేట్: ప్రభుత్వ పాఠశాలల విద్యార్థుల్లో అభ్యసన సామర్థ్యాలు పెంచేందుకు పక్కాగా చర్యలు చేపడుతున్నట్లు డీఈఓ విజయేంద్రరావు తెలిపారు. శనివారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం విద్యాభివృద్ధికి అధిక ప్రాధాన్యతనిస్తోందన్నారు. జిల్లా వ్యాప్తంగా సర్కారు స్కూళ్లలో తనిఖీలు చేసిన సమయంలో ప్రాథమిక స్థాయి విద్యార్థులు కొందరిలో నైపుణ్యాలు తక్కువ ఉన్నట్లు గమనించామన్నారు. ఆ విద్యార్థుల్లో నైపుణ్యాలను పెంపొందించేందుకు ప్రత్యేక కార్యచరణను అమలు చేస్తున్నట్లు చెప్పారు. ఈ విద్యాసంవత్సరంలో ప్రాథమిక స్థాయి విద్యార్థులకు చదవడం, రాయడం నేర్పించేందుకు పక్కంది చర్యలు చేపడుతున్నట్లు తెలిపారు. విద్యార్థుల వెనుకంజలో ఉంటే టీచర్లదే బాధ్యతని చెప్పామని అంశం ప్రధానం ఇవ్వనున్నారు. ఆ అంశం వ్యాప్తమని స్పష్టం చేశారు. విద్యార్థుల అభ్యసనా సామర్థ్యాలపై ఐవోభ్యాసాలను నుంచి ధ్రువీకరణపత్రం తప్పనిసరి అని ఎలాంటి లిఖిత పూర్వకమైన ఉత్తర్వులు జారీ చేయలేదని డీఈఓ వెల్లడించారు.

SBI భారతీయ స్టేట్ బ్యాంక్

కొంగారెడ్డిపల్లి శాఖ-13176, చిత్తూరు.

SARFAESI చట్టంలో సెక్షన్ 13(2) ప్రకారం జారీచేసిన నోటీసు అందక తిరిగి వచ్చినందున పత్రికా ప్రకటన

ఈ క్రింది కనబరచిన ఋణగ్రహీత/లు, హామీదారులు బ్యాంకు నుండి పొందిన ఋణ సౌకర్యముల యొక్క అసలు & వడ్డీలు చెల్లించుటలో ఋణగ్రహీత/లు విఫలమయినారు & సదరు ఋణములు నిరర్థక ఆస్తిగా (ఎన్‌పిఎ) వర్గీకరించబడినది. సెక్యూరిటైజేషన్ & రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అసెట్స్ & ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ యాక్ట్, 2002 అక్టులోని సెక్షన్ 13(2) ప్రకారం తేది.25.11.2023 న జారీచేసిన డిమాండ్ నోటీసును వారు ఆఖరిసారిగా తెలిపిన చిరునామాకు పంపినను అందక తిరిగివచ్చినందున ఈ బహిరంగ ప్రకటన ద్వారా సదరు వివరములు తెలియజేయుచున్నాము.

ఋణగ్రహీత, హామీదారుల పేర్లు: 1) బి. జగదీశ్వర రెడ్డి (ఋణగ్రహీత), తండ్రి. బి. గురవా రెడ్డి, 2) శ్రీమతి బి. ప్రమీల, భర్త. లేట్ బి. జగదీశ్వర రెడ్డి ...

చిరునామా-1 : డి.నెం.2-718, శాంతి నగర్ కాలనీ, కొంగారెడ్డిపల్లి, చిత్తూరు, చిత్తూరు జిల్లా.
చిరునామా-2 : నల్లసాని పల్లి (గ్రామం), పొలకల పోస్ట్, పూతలపట్టు మండలం, చిత్తూరు జిల్లా.
చిరునామా-3 : డి.నెం.8/10, లింగాలపురం (గ్రామం), పొలకల పోస్ట్, పూతలపట్టు మండలం, చిత్తూరు జిల్లా.
ఖాతా నెం.లు : 32108295155 (HTL) & 32108296782 (SURAKSHA)

బకాయి మొత్తం : తేది.25.11.2023 నాటికి రూ.3,74,709/- (అక్షరాల మూడు లక్షల డెబ్బై నాలుగు వేల ఏడు వందల తొమ్మిది రూపాయలు మాత్రమే) ... తేది.26.11.2023 నుండి వడ్డీ ...

తనఖా ఆస్తి వివరములు: చిత్తూరు జిల్లా, చిత్తూరు సబ్-డిస్ట్రిక్ట్, చిత్తూరు టౌన్, చిత్తూరు మండలం మునిసిపాలిటీ, 77 గాండ్లపల్లి గ్రామ ఖాతాలో సర్వే నెం.536, ... (ప్లాట్ నెం.18 భాగం)

కొలతలు : తూర్పు పడమర 45 అడుగులు ఉత్తర దక్షిణం 13.716 మీటర్లు ... 20 అడుగులు లేదా 6.100 మీటర్లు ... మొత్తము విస్తీర్ణం 900 చ.అడుగులు లేదా 100 చ.గజాలలోని ఖాళీ స్థలం ...

హద్దులు : తూర్పు : ఎస్. సురేష్ గారు ... పడమర : రోడ్డు, ఉత్తరం : ... దక్షిణం : ప్లాట్ నెం.19 ...

దస్తావేజు నెం.3452/2011, తేది.22.06.2011 ప్రకారం శ్రీమతి బి. ప్రమీల, భర్త. బి. జగదీశ్వర రెడ్డి గారికి చెందిన ఆస్తి.

ఋణగ్రహీతలు పైన నోటీసు జారీచేయబడిన వార్తాపత్రిక ప్రకటన తేదీ నుండి 60 రోజులలోగా ... సెక్యూరిటైజేషన్ & రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అసెట్స్ & ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ యాక్ట్, 2002 లోని సెక్షన్ 13(4) ప్రకారం ...

సెక్షన్ 13లో సబ్-సెక్షన్ 8 ప్రకారం ... సెక్షన్ 13లోని సబ్‌సెక్షన్ (13) ప్రకారం ...

ఏ ఇతర అంశముల చట్టపరమైన ద్వారా ఎటువంటి చర్యలు తీసుకొనుటకు కోసం పొందుపరచిన చర్యలు తీసుకునేది హక్కు కలదు.

తేది : 25.11.2023, ప్రదేశం : చిత్తూరు
సం/- అధీకృత అధికారి, భారతీయ స్టేట్ బ్యాంక్, కొంగారెడ్డిపల్లి శాఖ

విశ్వం స్టడీ మెటీరియల్ ఆవిష్కరణ


స్టడీ మెటీరియల్‌ను ఆవిష్కరిస్తున్న డీఈఓ పురుషోత్తం, విశ్వనాథరెడ్డి

తిరుపతి ఎడ్యుకేషన్ : నగరంలోని వరదరాజనగర్‌లో ఉన్న విశ్వం టాలెంట్ స్కూల్లో శనివారం సైనిక్, నవోదయ, మిలిటరీ స్కూల్స్ ప్రవేశ పరీక్షకు సంబంధించిన స్టడీ మెటీరియల్‌ను అన్నమయ్య జిల్లా డీఈఓ శివప్రకాష్ పురుషోత్తం, ఆపస్ రాష్ట్ర అధ్యక్షుడు ఎస్.బాలాజీ చేతుల మీదుగా ఆవిష్కరించారు. వారు మాట్లాడుతూ విశ్వం పాఠశాలలో విద్యార్థులకు స్కూల్ సిలబస్‌తో పాటు వివిధ పోటీ పరీక్షలకు శిక్షణ ఇస్తూ, పిల్లల ఉజ్వల భవిష్యత్‌కు బాటలు వేస్తున్నారని కొనియాడారు. విశ్వం విద్యాసంస్థల అధినేత డాక్టర్ ఎన్.విశ్వనాథరెడ్డి మాట్లాడుతూ జాతీయ స్థాయిలో నిర్వహిస్తున్న సైనిక్, నవోదయ, మిలిటరీ స్కూల్స్, ఆర్ఎంఎస్ ఆదిరా పోటీ పరీక్షల్లో ఉత్తమ ర్యాంకులు సాధించేందుకు ఈ స్టడీ మెటీరియల్ ఎంతగానో ఉపయోగపడుతుందని చెప్పారు. ఆయా పోటీ పరీక్షలకు సంబంధించిన సంపూర్ణ నివృత్తికి, ఇతర వివరాలకు 86888 88802, 93999 76999 నంబర్లలో సంప్రదించాలని సూచించారు. కార్యక్రమంలో విశ్వం విద్యాసంస్థల అకడమిక్ డైరెక్టర్ ఎన్.విశ్వచందన్‌రెడ్డి పాల్గొన్నారు.

విమర్శలు కాదు..అభివృద్ధికి సహకరించండి


అరడిగుంటలో పైపుల ఫ్యాక్టరీ పనులను పరిశీలిస్తున్న వెంకటరెడ్డి యాదవ్, చిత్రంలో భాస్కర్‌రెడ్డి, జయరామిరెడ్డి

పుంగనూరు: నియోజకవర్గంలో జరుగుతున్న అభివృద్ధి కార్యక్రమాలకు సహకరించాల్సిన ప్రతిపక్ష నాయకులు, ఎల్లో మీడియా పనిగట్టుకుని అర్థరహితంగా విమర్శలు చేయడం బాధాకరమని, అభివృద్ధిపై చర్చకైనా...పరిశీలనకైనా దమ్ముంటే రావాలని వీకేమిం ఉడా చైర్మన్ వెంకటరెడ్డి యాదవ్ సవాల్ విసిరారు. శనివారం మండలంలోని అరడిగుంట వద్ద శ్రీకాళహస్తి పైపు ఫ్యాక్టరీ పనులను పరిశీలించారు. అనంతరం ఎంపీపీ అక్కిసాని భాస్కర్‌రెడ్డితో కలిసి విలేకరుల సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా వెంకటరెడ్డి యాదవ్ మాట్లాడుతూ వైఎస్సార్‌సీపీ అధికారంలోకి వచ్చిన వెంటనే సీఎం జగన్‌మోహన్‌రెడ్డి పాదయాత్రలో ఇచ్చిన హామీ మేరకు పుంగనూరు అభివృద్ధి కోసం రూ.వేల కోట్లు విడుదల చేశారన్నారు. రాష్ట్రమంత్రి డాక్టర్ పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి, ఎంపీ పెద్దిరెడ్డి వెంకటమిథున్‌రెడ్డి ఆధ్వర్యంలో ఒక్కొక్క అభివృద్ధి, మరో పక్క పరిశ్రమల ఏర్పాటు కోసం కృషి చేస్తున్నారన్నారు. మాజీ మంత్రి అమరనాథ్‌రెడ్డి ఎల్లో మీడియాను అడ్డుపెట్టుకుని విమర్శలు చేయడం దయ్యాలు వేదాలు వల్లించడమేనన్నారు. 30 ఏళ్లుగా పుంగనూరును పాలించి, ఏమి అభివృద్ధి చేశారని నిలదీశారు. కేసీఐల్ ఎక్రాన్ దేశంలో రూ.500 కోట్లతో పరిశ్రమ ఏర్పాటు చేసేందుకు విమర్శించారు. పరిశ్రమ లేకుండా మంత్రిగా ఆయన చేయలేని కార్యక్రమాలను మంత్రి పెద్దిరెడ్డి, ఎంపీ మిథున్ చేస్తున్నారని తెలిపారు. శ్రీకాళహస్తి పైపుల ఫ్యాక్టరీ పనులు జరుగుతున్నాయని, దమ్ముంటే పరిశీలనకు రావాలన్నారు. అలాగే పెప్పర్ కంపెనీ వారు రూ.5 వేల కోట్లతో అరడిగుంట వద్ద 800 ఎకరాల్లో పరిశ్రమ స్థాపించనున్నారని చెప్పారు. ఈ పరిశ్రమల స్థాపనతో పలమనేరు నియోజకవర్గం కూడా అభివృద్ధి చెందుతుందని తెలిపారు. వీటిపై అసత్య ఆరోపణలు చేయడం, అభివృద్ధిని అడ్డుకోవడం మానుకోవాలన్నారు. అభివృద్ధి పనులు చేపట్టే సమయంలో కొన్ని సమస్యలు ఉంటాయని, వాటిని పరిష్కరిస్తామన్నారు. అందరి సమ్మతంతోనే భూసేకరణ జరుగుతోందని, రైతులకు తగినంత నష్ట పరిహారం అందిస్తూ పరిశ్రమలకు భూమి కేటాయించాల్సిందిగా మంత్రి పెద్దిరెడ్డి అధికారులను ఆదేశించారని తెలిపారు. ఈ సమావేశంలో వైఎస్సార్‌సీపీ ఆర్టీసి ముజ్జూర్ అధ్యక్షుడు జయరామిరెడ్డి, మండల పార్టీ కార్యదర్శి రెడ్డెప్ప పాల్గొన్నారు.